క్లుప్తంగా

డిజిటల్ కార్డుల సర్వేకి ఎంపిక

మధిర: రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు కుటుంబ సర్వే నిర్వహణకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డును ఎంపిక చేశారు. ఈ వార్డులో మొత్తం 170 కుటుంబాలు ఉన్నాయి. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం సీతంపేట గ్రామంలోనూ సర్వే చేస్తారు.

సర్వేకు సహకరించండి..

కల్లూరురూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డుకు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద సత్తుపల్లి మున్సిపాలిటీలో 22వ వార్డు, కల్లూరు మండలంలోని వాచ్యానాయక్‌తండాలను ప్రభుత్వం ఎంపిక చేసినట్లు కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మండల స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలకు సంబంధించి సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిమిత్తం సత్తుపల్లి మున్సిపాలిటీలో 22వ వార్డుకు 4 టీమ్‌లు, వాచ్యానాయక్‌తండాకు నాలుగు టీమ్‌లు సర్వేలో పాల్గొంటాయన్నారు. రోజుకు 40 గృహాలు సర్వే నిర్వహిస్తారని, జిరాక్స్ కాపీలు ఏమి అవసరం లేదని, ఆధార్‌కార్డులోని నంబర్ చెప్పాలని తెలిపారు.

జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు


జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

బోనకల్: ఖో–ఖో జిల్లా టీంలకు మండలంలోని ముష్టికుంట ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల పీడీ ఎండీ నవీన్ పాషా తెలిపారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన పోటీల్లో.. షేక్ ముద్దసీర్ వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. షేక్ ఆసీఫ్‌బాబా అండర్–17 బాలుర విభాగంలో ఖో–ఖో జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. దీంతో వారిని పాఠశాల హెచ్‌ఎం కొనగండ్ల భాగ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ ఎండీ నవీన్ పాషా, ఉపాధ్యాయులు అభినందించారు.

150 రోజుల పనిదినాలు కల్పించాలి

వైరారూరల్: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండలంలోని ఆయా పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. దాచాపురం గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు 150 రోజుల పని దినాలు కల్పించడంతో పాటు రైతులు ఉపాధి కూలీలను 45 రోజులు పంట కాలంలో వినియోగించుకునేలా తీర్మానం చేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

కల్లూరు: పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. బుధవారం కల్లూరు పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణమండలంలో నిర్వహించిన సమావేశంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి బీజేపీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు పదిహేనేళ్లుగా పంచాయతీల్లో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం రూ.15వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులకు నూతన వస్త్రాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపుడి పుల్లారావు, బుర్రి వెంకట్రామయ్య, పసుపులేటి సుబ్బారావు, కృష్ణమాచారి, వాసిన కిషోర్, వంగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు అందించాలి

బోనకల్: వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులకు పెన్షన్లు సకాలంలో అందించేయాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చిరునోములంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు తూము రోషన్‌కుమార్, జక్కుల రామారావు, ఆకెన పవన్, ఏనుగు రవి, కొంగర బాస్కర్‌రావు, జయరాజు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనే కేవీపీఎస్ లక్ష్యం

బోనకల్: సమసమాజ స్థాపనే కేవీపీఎస్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆ సంఘ మండల సమావేశంలో ఆయన పాల్గొని కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. తమ పోరాటాల ఫలితంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సాధించామన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు నరేష్, బాబు, శ్రీను, బాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి


సత్తుపల్లిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి


సత్తుపల్లిరూరల్: గంగారం బెటాలియన్‌లో.. నివాళులర్పిస్తున్న కమాండెంట్ చటర్జీ, ఉద్యోగులు


వైరా: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, రాజశేఖర్ తదితరులు

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పలు సంఘాల, పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొన్ని చోట్ల కేక్ కట్‌చేసి ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. దేశానికి స్వాతంత్య్రం రావటానికి గాంధీ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయ సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: తహసీల్‌లో..


కల్లూరు పంచాయతీ కార్యాలయంలో..


కల్లూరురూరల్: మహాత్మాగాంధీ విగ్రహం వద్ద..


ఏన్కూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


బోనకల్: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ చందర్, సిబ్బంది


ఎర్రుపాలెం: గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


చింతకాని: గ్రంథాలయం వద్ద..


పెనుబల్లి: వీయంబంజర్ రింగ్ సెంటర్‌లో.. ఆర్యవైశ్య సంఘం నాయకులు


తల్లాడ: అన్నారుగూడెంలో..


కారేపల్లిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొణిజర్ల: కొండవనమాలలో..


వేంసూరు: మర్లపాడులో ..


కొణిజర్ల: పంచాయతీ కార్యాలయంలో..

బస్ పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

తల్లాడ: ఆర్టీసీ అందించే బస్ పాస్‌లను అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ అంజనేయులు అన్నారు. తల్లాడలో బుధవారం దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు ఈ బస్ పాసుతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో 50శాతం రాయితీతో ప్రయాణించవచ్చన్నారు. 190 మంది దివ్యాంగులకు బస్ పాస్‌లు అందజేశారు. సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మునీర్ పాషా, శాంసన్, లయన్స్‌క్లబ్ సభ్యులు వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాఘవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.


బస్ పాస్‌లు అందిస్తున్న లయన్స్ సభ్యులు

సన్మానం..

శానిటేషన్ సిబ్బందికి..


శానిటేషన్ సిబ్బందిని సత్కరిస్తున్న దృశ్యం

వైరా: వైరాలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమిషనర్ చింతల వేణు శానిటేషన్ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత మున్సిపాలటీ అభివృద్ధిలో భాగస్వామ్యులుగా పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు.

ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు సత్యనారాయణ దంపతులకు..


బజ్జూరి సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి: సత్తుపల్లిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బజ్జూరి సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పరసా రమేష్‌గౌడ్, పీఆర్టీయూ స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు, జెడ్పీహెచ్ఎస్ ముష్టిబండ హెచ్‌ఎం బజ్జూరి వెంకటేశ్వరరావుగౌడ్, అరుణ, సుజాత లక్ష్మి, నాగమని, సరళ, కళ్లెం వెంకన్నగౌడ్, అశోక్‌గౌడ్, పాముర్తి నాగేశ్వరరావు, చిల్లపల్లి మాధవరావు, ఈడా రాఘవరావు, పల్లె రామకృష్ణ, ఐసి హెచ్ వెంకటేశ్వర్లు, జమ్ముల రమేష్, కుర్నెల్లి లక్ష్మయ్యబాబు, పులిచర్ల కుమారస్వామి పాల్గొన్నారు.

కోలాట శిక్షణ గురువుకు..


గురువు నరేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: గత పదేళ్లుగా సత్తుపల్లి ప్రాంతంలోని ఆసక్తి ఉన్నవారికి ఉచిత శిక్షణ ఇస్తున్న గురువు నరేష్ సేవలు అభినందనీయమని వక్తలు కొనియాడారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో బుధవారం పెనుబల్లి మండలం రామచంద్రారావు బంజరుకు చెందిన కోలాట శిక్షణ గురువు నరేష్‌ను ఘనంగా సత్కరించారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి సపర్యలు చేస్తున్న మహిళకు..


రెడ్డి అనంతమ్మను సన్మానిస్తున్న గ్రామస్తులు

కల్లూరురూరల్: మండలంలోని చిన్నరుకొండిలో మెయిన్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రతిరోజు తుడిచి ప్రాంగణాన్ని శుభ్రం చేసి, కళాపుచల్లి, ముగ్గులు వేస్తూ గత మూడు సంవత్సరాలుగా స్వచ్ఛందంగా సేవ చేస్తున్న రెడ్డి అనంతమ్మకు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గత 10 సంవత్సరాల క్రితం చిన్నకోరుకొండి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రజుహం రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించారు. 2021లో చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన విశ్రాంత ఏఎస్సై కుమ్మరి రామారావు ఆ విగ్రహాన్ని గ్రామ మధ్యలో ఏర్పాటు చేసిన షెల్టర్‌లోనే ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి రెడ్డి అనంతమ్మ విగ్రహానికి సపర్యలు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి ఇల్లు దగ్ధం

కల్లూరు: కల్లూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన ఉబ్బన జానయ్య గడ్డి ఇంట్లో బుధవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మంటలు చెలరేగి రూ.5లక్షల విలువైన నగదు, గృహోపకరణాలు కాలిపోయాయని తెలిపారు. ఈమేరకు పంచనామా నిర్వహించి తక్షణ సాయంగా 25 కేజీల బియ్యం అందచేసినట్లు ఆర్ఐ సుజాత తెలిపారు.

ఇంట్లో సామాగ్రి ..

ముదిగొండ: గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో మంటలు వ్యాపించి ఇంట్లో సామాగ్రి దగ్ధమైన ఘటన ముదిగొండ మండలం యడవల్లిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుంజలూరి ముత్తమ్మ నివాసంలో సిలిండర్ లీకేజీతో మంటలు వ్యాపించగా రూ.50వేల విలువైన టీవీ, ఇతర సామగ్రి, దుస్తులు కాలిపోయాయి. స్థానికులు గుర్తించి మంటలను ఆర్పివేశారు.

మహిళలపై దాడులు అరికట్టాలి

మధిర: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ అన్నారు. బుధవారం స్థానిక బోడెపుడే భవన్ నందు సాగి వెంకటరాము అధ్యక్షతన నిర్వహించిన ఐద్వా పట్టణ, మండల మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిత్యం మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. అనంతరం మధిర మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐదో జిల్లా నాయకులు ప్రభావతి, అరుణ, ధనలక్ష్మి, వజ్రమ్మ పాల్గొన్నారు.

పేరు మార్పును ఉపసంహరించుకోవాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

బోనకల్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా రాష్ట్ర ప్రభుత్వం మార్చడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ పున్నం చందర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు చేడె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగు మాట్లాడేవారి కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి సాధించారన్నారు. తెలుగు వారి కోసం ప్రాణత్యాగం చేసిన ఆ మహానుబావుడు పేరును మార్చడం ప్రభుత్వానికి ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం నరేష్, రాయపుడి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకట గోపాల్‌రావు, భచ్చు వెంకటేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


కొణిజర్ల: కార్తీక్ విద్యాలయంలో బతుకమ్మలతో ఉపాధ్యాయులు


వైరాలోని మున్సిపల్ కార్యాలయంలో..

ఘనంగా బతుకమ్మ వేడుకలు

కొణిజర్ల: మండలంలో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఎంగిలి బతుకమ్మ వేడుకలు సందర్భంగా మహిళలు తీరొక్క పూలు తీసుకొవచ్చి అందమైన బతుకమ్మలను పేర్చి ఆడిపాడి సంబరాలు జరుపుకున్నారు

కార్తీక్ విద్యాలయంలో..

పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ ఎస్.మాధవరెడ్డి సంబురాలు ప్రారంభించగా బాలికలు, ఉపాధ్యాయునులు అందమైన బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సమీపంలో పగిడేరులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వయో వృద్ధుల సంక్షేమం అందరి బాధ్యత

మధిర: వయో వృద్ధుల సంక్షేమం అందరి బాధ్యత అని, వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుంటామని మధిర కోట జూనియర్ సివిల్ జడ్జి టి.కార్తీక్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో పొరుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వయోవృద్ధుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వయోవృద్ధులందరూ, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి, తమ హక్కులను సంరక్షించుకుంటూ, ఆనందంగా జీవించాలన్నారు. అనంతరం నిర్వాహకులతో ఏర్పాటు చేసిన హోమియో వైద్య శిబిరాన్ని సందర్శించి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు, సభ్యులు వీరభద్రం, విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులు, హ్యూమన్ రైట్స్ సంఘ బాధ్యులు, పేషంట్స్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న జడ్జి కార్తీక్‌రెడ్డి

సత్ప్రవర్తన అలవర్చుకోండి..

సత్తుపల్లిటౌన్: క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకొని సత్ప్రవర్తన అలవర్చుకోవాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి షేక్ మీరాఖాసీం సాహెబ్ అన్నారు. సత్తుపల్లి కోర్టు ప్రాంగణంలో మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సబ్‌జైల్‌లో జరిగిన ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తేళ్లూరి ఆడమ్స్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి బోయినపల్లి రవికుమార్, న్యాయవాదులు సాంబశివరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి మీరాఖాసీం సాహెబ్

ఎస్‌జీటీ విభాగంలో 14వ ర్యాంకు సాధించిన రవికుమార్


తాళ్లూరి రవి కుమార్

వైరా: వైరాకు చెందిన తాళ్లూరి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీ విభాగంలో 14వ ర్యాంకు సాధించి ప్రభుత్వ కొలువులో టీచర్ పోస్టును సాధించారు. రవికుమార్ 1999లో బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఏం.లిటరేచర్ పూర్తి చేయడంతో పాటు 2001–02వ ఏడాదిలో డీఈడీ స్పెషల్ ఎడ్యూకేషన్ పూర్తి చేసి సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టర్ ఐఈడీ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తున్నారు. దీంతో రవికుమార్‌ను పలువురు అభినందించారు.

వ్యాయమ విభాగంలో 3వ ర్యాంకు సాధించిన వెంకటేశ్వర్లు


గోరింట వెంకటేశ్వర్లు

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి గ్రామానికి చెందిన గోరింట వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో వ్యాయమ విభాగంలో ఖమ్మం జిల్లా 3వ ర్యాంకు సాధించి ప్రభుత్వ కొలువులో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. వెంకటేశ్వర్లు 2000–03లో బీఎస్సీ, 2007–09వ ఏడాదిలో ఎమ్మెస్సీ, 2005–06లో బీఈడీ, 2010–11 బి.పీఈడీలు పూర్తి చేశారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి


ముదిగొండ శాఖల కార్యదర్శులుగా ఎన్నికైన నాయకులు


వైరారూరల్: మాట్లాడుతున్న భూక్యా వీరభద్రం

ముదిగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్ అన్నారు. బుధవారం ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో నిర్వహించిన గ్రామశాఖల మహాసభలో ఆయన మాట్లాడారు. అనంతరం 1,2, మహిళా శాఖల నూతన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 1వ శాఖ కార్యదర్శిగా పఠాన్ దస్తగిరి, 2వశాఖ కార్యదర్శిగా మెట్టెల సతీష్, మహిళా శాఖ కార్యదర్శిగా మందరపు పద్మావతిని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు వరప్రసాద్, మండల కార్యదర్శి పురుషోత్తం, నాయకులు దామోదర్, నాగేశ్వరరావు, వెంకయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఆందోళనలకు సిద్ధంకండి

కొణిజర్ల/వైరారూరల్: ప్రజా సమస్యలపై ఆందోళలను కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అన్నారు. బుధవారం కొణిజర్లమండలంలోని చిన్న మునగాల్లో ఇల్లందుల వెంకటి అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడాదరు. గ్రామాల్లో దళితులకు శ్మశాన వాటికలు లేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎం నూతన శాఖ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా చింతనిప్పు నరసింహారావు, సహాయ కార్యదర్శిగా కంపసాటి శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా వైరాలోని పాలడుగులో నిర్వహించిన సీపీఎం గ్రామ సభల్లో పాలడుగు గ్రామంలోని అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా చేయడంతో పాటు పాలడుడు–రాపల్లి రోడ్డు బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని వీరభద్రం అన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శిగా షేక్. మజీద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రావు, కృష్ణ, అక్కులు, పురుషోత్తమరావు, చిన్న శివ, నరేష్, తోట నాగేశ్వరరావు, బాజోజు రమణ, వనమా చిన్న సత్యనారాయణ, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.